ప్రజాశక్తి

సోమవారం 22 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

అంగన్వాడీలపై నిర్బంధం

చలో విజయవాడ భగ్నంకు యత్నం - నాయకులు, కార్యకర్తలకు నోటీసులు - జాతీయ రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు - సిఎం క్యాంపు ఆఫీసు వద్ద భద్రత పెంపు - నేడు విధుల్లో చేరకుంటే తొలగింపు ఉత్తర్వులు : గుంటూరు కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అంగన్వాడీల ఉద్యమంపై ప్రభుత్వం నిర్బంధం మరింత తీవ్రతరం చేసింది. తమ సమస్యలపై జగనన్నకు చెబుదాం పేరుతో సోమవారం చలో విజయవాడకు అంగన్వాడీల యూనియన్లు పిలుపునిచ్చాయి. కోటి సంతకాల ప్రతులను సిఎంకు అందచేసేందుకు విజయవాడకు వెళ్తున్నవారిని ఎక్కడిక కక్కడ నిర్బంధిస్తున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు, సహాయకులకు, సిఐటియు, ఎఐటియుసి నాయకులకు నోటీసులుజారీ చేశారు. పలు చోట్ల ఇళ్ల నుంచి బయటకు రానివ్వకుండా గృహనిర్బంధం అమలు చేస్తున్నారు. బయటకువచ్చి విజయ వాడకు బయలుదేరిన వారిని ఎక్కడికక్కడ అరెస్టు చేయాలని పోలీసు ఉన్నతాధికారులు అన్నిపోలీసు స్టేషన్‌లకు ఆదేశాలుజారీ చేశారు. జాతీయ రహదారితో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రధాన మార్గాలో చెక్‌పోస్టులు, పికెట్‌లు ఏర్పాటు చేశారు. తాడేపల్లి సిఎం నివాసం చుట్టూ ఐదు కిలో మీటర్ల మేరకు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. సిఎం నివాసం పరిసరాల్లో దాదాపు 500 మంది పోలీసులను మొహరించారు. 100 మంది మహిళా పోలీసులను కూడా రప్పించారు. కాజ టోల్

తెనాలి, చిలకలూరిపేటలో సిఐటియు నాయకులకు నోటీసులు ఇస్తున్న పోలీసులు

2లో

గుంటూరులో నివాళులర్పిస్తున్న డాక్టర్ గేయానంద్, పాశం రామారావు తదితరులు

మార్క్సిస్టు సిద్ధాంత ఆచరణకు మార్గదర్శి లెనిన్

శతవర్ధంతి సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సభలు

8 లో

నరసరావుపేట సభలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రత్యామ్నాయ అభివృద్ధి విధాన కోసం పోరాడాలి

జెవివి సదస్సులో ప్రముఖ ఆర్థిక వేత్త వెంకటేష్ ఆత్రేయ

2 లో

సమ్మె శిబిరంలో అంగన్వాడీల ప్రతిజ్ఞ

నరసరావుపేట శిబిరంలో అంగన్వాడీలు

41వ రోజుకు సమ్మె

బహుముఖ రూపాల్లో నిరసనలు

4,5 లో

26న ట్రాక్టర్, మోటారు సైకిల్ ర్యాలీ

2లో

వరికపూడిశెలపై మోసగించిన వైపిపి

ప్రాజెక్టు ప్రతిపాదిత స్థలంలో ధర్నా

వార్త మెయిన్‌లో

దగ్ధమవుతున్న కోల్డ్ స్టోరేజీని పరిశీలించిన కలెక్టర్

బీమా కంపెనీతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని ప్రకటన

2 లో

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి దుగ్గిరాల : కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు కోరారు. ఈ మేరకు ఘటనా స్థలిని ఆదివారం పరిశీలించిన అనంతరం తహశీల్దార్ కె.మల్లీశ్వరిని కలిసి విన్నవించారు. గాయపడిన వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని, పంట నష్టపోయిన రైతులకు రుణాలు రద్దు చేయాలని కోరారు. అనంతరం అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్, నాయకులు డి.వెంకటరెడ్డి, ఎం.శివసాంబిరెడ్డి, వి.వెంకట్రామయ్య, జె.బాలరాజు, ఎం.నాగమల్లేశ్వరరావు, సిహెచ్ పోతురాజు, బి.అమ్మిరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి



జననం : 1959

మరణం : 07-01-2024

కీ॥శే॥ వీరగంధం వెంకటసుబ్బారావు గారు

మాజీసర్పంచ్, మాజీ మునుసుబు, టిడిపి సీనియర్ నాయకులు,
ఉమ్మడివరం గ్రామం, వినుకొండ మండలం

మంచికి మారుపేరుగా నిలిచి, సహాయం కోరి వచ్చిన ప్రతి ఒకరికి సహాయ సహకారాలు అందించి,
మంచి వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మీరు లేనిలోటు మాకు తీర్చలేనిది.
మీ అకాల మరణానికి చింతిస్తూ, మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

అల్లుళ్లు

తేలప్రోలు పెద వెంకటేశ్వర్లు
తేలప్రోలు చిన వెంకటేశ్వర్లు

ముండ్రు సత్యనారాయణ
నూతి సుబ్బారావు
మక్కెన రామయ్య

మనవళ్ళు : తేలప్రోలు శివరామకృష్ణ, నూతి వేణుబాబు, ముండ్రు వెంకటేశ్వరరావు

పెద్దకర్మ : ది. 22-01-2024 వినుకొండ మండలం, ఉమ్మడివరం గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును.

ప్రత్యామ్నాయ అభివృద్ధి విధానం కోసం పోరాడాలి

జెవివి సదస్సులో ప్రముఖ ఆర్థిక వేత్త వెంకటేష్ ఆత్రేయ

ప్రజాశక్తి-గుంటూరు

కొద్ది మందికి మేలు చేసే విధానాలు కాకుండా కోట్లాది మందికి లబ్ధి చేకూరేలా అభివృద్ధి విధానం కోసం దేశ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని ప్రముఖ ఆర్థిక వేత్త, మధురై యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటేష్ ఆత్రేయ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఒ హోంలో జెవివి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాస్త్రీయ అభివృద్ధిపై సెమినార్ నిర్వహించారు. అభివృద్ధి నమూనాలు-శాస్త్రీయ దృష్టి అనే అంశంపై ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన సెషన్‌లో వెంకటేష్ ఆత్రేయ మాట్లాడుతూ గత పదేళ్లలో దాదాపు 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుండి బయట పడ్డారని ఇటీవల నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొందని, తప్పుడు గణాంకాలతో ప్రభుత్వం ఈ రకంగా ప్రచారం చేస్తుంది. జిడిపి లెక్కలు దేశాభివృద్ధికి సరైన కొలమానం కాదని చెప్పారు. 1950-80 మధ్య కాలంలో అప్పటి ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాలకు కొంత మేరకు బాధ్యత తీసుకున్నాయని, విద్య, ఆరోగ్యం వంటి విషయాల్లో ప్రజలకు మేలు జరిగిందన్నారు. అయితే 1990 దశకంలో ప్రారంభించిన నయా ఉదార విధానాలలో భాగంగా ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ వైపు ప్రభుత్వాలు మొగ్గు చూపాయని, పెట్టుబడులకు స్వేచ్ఛ లభించిందని, మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చేశారన్నారు. విద్య, ఆరోగ్యం వంటి కనీస అవసరాలను సైతం కార్పొరేట్ల లాభాపేక్షకు పణంగా పెట్టారన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు అమ్మటం మొదలైందని, కార్మిక చట్టాలను మార్చేయటం ద్వారా ఒక పక్క పెట్టుబడిదారులకు స్వేచ్ఛనిస్తూ, మరోపక్క కార్మిక హక్కులపై నియంత్రణలు విధించారన్నారు. సరళీకరణ ఫలితంగా ఉపాధి తగ్గిపోయిందని, ఎటువంటి చర్చలూ లేకుండా అప్రజాస్వామికంగా, ఏకపక్షంగా తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రైతుల ఆందోళన వల్ల ప్రధాని వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందన్నారు. ఆకస్మిక నోట్ల రద్దు, అనాలోచిత జిఎస్‌టి అమలు వల్ల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. జిఎస్‌టి భారాల వల్ల లక్షలాది చిన్న పరిశ్రమలు గత పదేళ్లలో మూతపడ్డాయన్నారు. నోట్ల రద్దు సమయంలో ప్రకటించిన ఏ ఒక్క లక్ష్యమూ నెరవేర లేదని, నల్లధనం అదుపులోకి రాలేదని, అవినీతి తగ్గలేదని, దొంగనోట్లు అరికట్టలేక పోయారని, ఉగ్రవాదం సమస్య కొనసాగుతుందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ఆర్థిక కేంద్రీకరణ వల్ల రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయని, మన సమాఖ్య వ్యవస్థ బలహీన పడుతుందని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాధారిత, కార్పొరేట్ అభివృద్ధి నమూనాలను అమలు చేస్తుందన్నారు. దేశ ప్రజలు సరైన ఆర్థిక నమూనాను ఎంచుకోవాలని, వీటిపై చర్చలు జరగాలన్నారు. కేరళ రాష్ట్రం అనుసరిస్తున్న ఆర్థిక నమూనా వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు. విద్య, పౌష్టికాహారం, కనీస వేతనాల అమలు వంటి అంశాల్లో దేశంలో కేరళ ముందుందని తెలిపారు. కరోనా సమయంలో వలస కార్మికుల్ని ఆదుకోవటం ఆదర్శప్రాయం అయ్యిందన్నారు. మానవాభివృద్ధిలో కేరళ దేశంలో ముందుందన్నారు. అనేక సంవత్సరాల క్రితమే ఆరాష్ట్రంలో భూ సంస్కరణలు అమలు చేశారని, వంద శాతం అక్షరాస్యత సాధించి దేశంలోనే కేరళ ఏనాడో ముందుందని చెప్పారు. స్థానిక సంస్థలకు అధికారాలు వికేంద్రీకరించి, ప్రజాస్వామ్య సూత్రాలను కేరళ ప్రభుత్వం పాటిస్తుందన్నారు. అటువంటి ప్రత్యామ్నాయ విధానాలకై మేధావులు, ప్రజాస్వామ్య వాదులు పోరాడాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి- అవకాశాలు- అవరోధాలు' అనే అంశంపై జరిగిన రెండో సెషన్‌కు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు అధ్యక్షత వహించగా కెఎస్ లక్ష్మణరావు ప్రసంగించారు. రాష్ట్రంలో నీటి వనరుల్ని పూర్తిగా వినియోగించుకోకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏటా 40 శాతం నీరు వృదా అవుతుందన్నారు. వెలిగొండ, వరికెపూడిశెల, గుంటూరు ఛానల్ విస్తరణ వంటి అనేక ప్రాజెక్టులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయన్నాయన్నారు. నీరులేని చోట అభివృద్ధి ఉండదన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్‌కు గత నాలుగేళ్లలో దాదాపు రూ.62వేల కోట్లు కేటాయిస్తే వాటిలో ఖర్చు చేసింది కేవలం రూ.30వేల కోట్లేనని చెప్పారు. పోలవరానికి కేంద్రం తగిన నిధులు ఇవ్వట్లేదన్నారు. 1.05 లక్షల మంది నిర్వాసితుల సమస్య పరిస్కారం కాకుండా పోలవరం పూర్తి కాదన్నారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, రాజధానికి నిధులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కడప ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుకు అప్పగించారన్నారు. మానవాభివృద్ధిలో, పారిశ్రామికంగానూ రాష్ట్రం వెనుకబడి ఉందన్నారు. కావున రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నీటి వనరుల వినియోగం ఎంతో ముఖ్యమని చెప్పారు. 'ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం-కొన్ని పరిశీలనలు' అనే అంశంపై జరిగిన మూడో సెషన్‌కు జెవివి వ్యవసాయ సబ్ కమిటీ కన్వీనర్ వై.ఎస్.నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, ఎన్.జి.రంగా యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.సుబ్మరామిరెడ్డి ప్రసంగించారు. అగ్రికల్చర్, ఉద్యాన పంటలు, పాడి మూడింటిని కలిపి చేయటం ద్వారా రైతులు వ్యవసాయంలో సుస్థిరత సాధిస్తారని చెప్పారు. నూతన వ్యవసాయ పద్ధతులు అందిపుచ్చుకోవాలని చెప్పారు. 'శాస్త్ర ప్రచారం-యువత, ఉపాధి, విద్యా వైద్యం' అనే అంశంపై టి.ఆర్.రమేష్ అధ్యక్షతన జరిగిన సెషన్‌లో జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ ప్రసంగించారు. దేశంలో 35 ఏళ్లలోపు వయస్సు గల వారు 60 శాతంపైగా ఉన్నారని, యువశక్తిని వినియోగించుకోవటంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై సామాజిక బాధ్యత కలిగిన జెవివి వంటి సంఘాలు చర్చ చేయాలని పిలుపునిచ్చారు. సెమినార్‌లో జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్ ప్రసంగించారు.

మాట్లాడుతున్న ఆర్థిక వేత్త వెంకటేష్ ఆత్రేయ, కెఎస్ లక్ష్మణరావు, సుబ్బరామిరెడ్డి, డాక్టర్ గేయానంద్

భారీగా సిఐల బదిలీ!

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గుంటూరు రేంజి పరిధిలో పలువురు సిఐలను బదిలీ చేస్తూ ఐజి పాల్‌రాజ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెనాలి రూరల్‌లో ఉన్న కె.శ్రీనివాసరెడ్డిని బాపట్ల ఎస్‌బికి, బాపట్ల డిసిఆర్‌బిలో ఉన్న ఈ.మాలకొండయ్యను రేంజి విఆర్‌కు, విఆర్‌లో ఉన్న వి.విజయచంద్రను పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు, గుంటూరు నగరంపాలెం సిఐ కె.మల్లికార్జునను నర్సరావుపేట రూరల్‌కు, తాడేపల్లి సిఐ ఎ.మల్లికార్జునరావును రేపల్లెకు, పెదకూరపాడులో ఉన్న కె.వీరాస్వామిని పెదకాకానికి బదిలీ చేశారు. పెదకాకాని సిఐ బి.సురేష్‌బాబును రేంజి విఆర్‌కు బదిలీ అయ్యారు. విఆర్‌లో ఉన్న ఎ.సుధాకర్‌ను తెనాలి టూటౌన్‌కు, అక్కడున్న ఎస్.వెంకట్రావును విఆర్‌కు, గుంటూరు పోలీసు కంట్రోలు రూమ్‌లోఉన్న ఎ.వి.శివప్రసాద్‌ను విఆర్‌కు, బాపట్ల దిశ సిఐ వి.సూర్యనారాయణను ప్రకాశం జిల్లా సోషల్ మీడియా, సైబర్ క్రైం విభాగానికి, బాపట్ల జిల్లా ఎస్‌సిఎస్‌టి విభాగంలోఉన్న పసుపులేటి రామకృష్ణను వేమూరుకు బదిలీ చేశారు. విఆర్‌లో ఉన్న జి.వెంకట్రావును మంగళగిరి రూరల్ సర్కిల్‌కు, ఇక్కడున్న వి.భూషణంను విఆర్‌కు, విఆర్‌లో ఉన్న ఎం.మధుసూధనరావును తాడేపల్లికి బదిలీ చేశారు. వీరంతా తక్షణమే విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అంగన్వాడీలపై నిర్బంధం

(మొదటి పేజీ తరువాయి)

గేట్ వద్ద వాహనాల తనిఖీ జరుగుతోంది. అనుమానితులను ప్రశ్నించి పంపుతున్నారు.

అంగన్వాడీల చలో విజయవాడకు అనుమతి లేదని చెబుతున్న పోలీసులు నిబంధనలు ఉల్లఘిస్తే కఠిన చర్యలు తప్పవంటున్నారు. అయితే చలో విజయవాడ నిర్వహించి తీరుతామని అంగన్వాడీలు స్పష్టం చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తేల్చి చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి నుంచి కీలకమైన నేతల రాకపోకలపై నిఘాతోపాటు పలువురికి నోటీసులు జారీ చేశారు.

విధుల్లో చేరకుంటే తొలగిస్తాం : కలెక్టర్

ప్రభుత్వం విధించిన గడువు మేరకు సోమవారం ఉదయం 9 గంటల కల్లా విధులకు హాజరవ్వని అంగన్వాడీలను తొలగించేందుకు ఉత్తార్వులు జారీ చేస్తామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ప్రకటన జారీ చేశారు. ఇదే చివరి అవకాశమని పేర్కొన్నారు.

చలో విజయవాడకు అనుమతి లేదు : ఎస్పీ

ఇదిలా ఉండగా అంగన్వాడీలు సోమవారం నిర్వహించ తలపెట్టిన 'చలో విజయవాడ, చలో తాడేపల్లి' కార్యక్రమాలకు అనుమతుల్లేవని జిల్లా ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులో సెక్షన్ 30 అమలులో ఉందన్నారు. పోలీసుల ఆదేశాలను ధిక్కరించి ఎవరైనా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గుంటూరు అబివృద్ధి పూచీ నాది: మంత్రి రజిని

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరు నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తనదని మంత్రి విడదల రజని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 31వ డివిజన్‌లో బోరింగు పంపు సెంటర్ నుంచి ఆదివారం ఆమె పర్యటించారు. 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టిడిపి నాయకులు గుంటూరును గుంతలూరుగా మార్చారని విమర్శించారు. రహదారులన్నింటిని వైసిపి హయంలో తిరిగి పునరుద్ధరిస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతానని అన్నారు. నగరం విద్య, వైద్యం రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని, దీన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, ఐటీ రంగాల్లో గుంటూరును మేటిగా నిలబెట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు నగరం అభివృద్ధికి సంబంధించిన గొప్ప ప్రణాళిక రూపొందిస్తున్నామని, దాని అమలే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. అనంతరం శాసన మండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే ఎం.గిరి మాట్లాడారు. పర్యటనలో స్థానిక కార్పొరేటర్ ఎ.సంతోష్ పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

26న ట్రాక్టర్, మోటారు సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న గుంటూరులో ట్రాక్టర్, మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామని రైతు, కార్మిక సంఘాలు ప్రకటించాయి. ఆదివారం స్థానిక బ్రాడీపేటలోని పిఎల్‌రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, ఎఐకెఎస్ జిల్లా నాయకులు పచ్చల శివాజీ, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, జాతీయ రైతు కూలీ సంఘం నాయకులు వేల్పూరి నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కిసాన్ ఫెడరేషన్ నాయకులు కాల్వ శ్రీధర్‌రావు, రాష్ట్ర రైతుకూలీ సంఘం నాయకులు యు.గనిరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతు ఉద్యమంతో వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్న మోడీ ప్రభుత్వం దొడ్డి దారిన వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించటానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. దేశంలో ఇప్పటి వరకూ 1.50 లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో జరిగే ఈ ర్యాలీలో రైతులు, కార్మికులు, ఇతర వర్గాలు ప్రజలూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



దగ్ధమవుతున్న కోల్డ్ స్టోరేజీని పరిశీలించిన కలెక్టర్

బీమా కంపెనీతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని ప్రకటన

ప్రజాశక్తి - దుగ్గిరాల

అగ్ని ప్రమాదానికి గురైన దుగ్గిరాల శివారులోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. మంటలను అదుపు చేసే అగ్ని మాపకదళ ప్రత్యేక వాహనం లేడర్‌పై అగ్నిమాపకాధికారులతో కలిసి 55 మీటర్లు ఎత్తుకు వెళ్లి కోల్డ్ స్టోరేజ్‌ను పరిశీలించారు. ప్రమాదం, క్షగతాత్రుల వివరాలపై విద్యుత్ శాఖ అధికారులు, కోల్డ్ స్టోరేజ్ సిబ్బందితో మాట్లాడారు. మంటలు పూర్తిగా ఆరిపోవడానికి రెండు మూడ్రోజులు పట్టొచ్చని, కోల్డ్ స్టోరేజ్ పూర్తిగా కాలిపోయిన తర్వాత కూలిపోయే అవకాశం ఉందని అగ్నిమాపక అధికారులు చెప్పడంతో అప్పటి వరకూ ఇక్కడే ఉండాలని సూచించారు. మంటలింకా ఎగసిపడుతున్న దృష్ట్యా ఈ పరిసరాల్లోకి ఎవర్నీ రానివ్వొద్దని పోలీసులను కలెక్టర్ ఆదేశించారు. కోల్డ్ స్టోరేజ్ కూలిపోతే మంటలు ఒక్కసారిగా ఎగసి పడతాయేమోనని 6 అగ్నిమాపక దళ వాహనాలను సిద్ధంగా ఉంచారు. ఇదిలా ఉండగా తమకు బీమా వస్తుందో? రాదో? అని రైతులు ఆందోళనగా ఉన్నారని కలెక్టర్ వద్ద ప్రజాశక్తి ప్రస్తావించగా రికార్డులను పరిశీలించినానంతరం బీమా కంపెనీతో మాట్లాడతామని, రైతులకు నష్టం లేకుండా చూస్తామని కలెక్టర్ చెప్పారు. పరిశీలనలో కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, తహశీల్దాక్ కె.మల్లీశ్వరి, యార్డు సెలక్షన్ గ్రేట్ సెక్రటరీ ఎన్.శ్రీనివాసరావు, చైర్మన్ షేక్ బాజి, ఎంపిటిసి సుభాని పాల్గొన్నారు.

సమన్యాయం సామాజిక న్యాయం పాటించాలి

సోషల్ జస్టిస్ ఫోరం అధ్యక్షులు తులసిరామ్ యాదవ్ వినతి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సమగ్ర కుల గణన ఆధారంగా జనాభా ప్రతిపాదికగా ఆయా సామాజిక వర్గాల వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలలో 'సమన్యాయం - సామాజిక న్యాయం' పాటించాలని సోషల్ జస్టిస్ ఫోరం అధ్యక్షులు తులసి రామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నగరంలోని ఆత్మకూరు బాపూజీ విద్యా లయంలో సమన్యాయం సామాజిక న్యాయం పాటించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరెంతో వారికంత అనే ప్రతిపాదికగా సామాజిక న్యాయం చేయాలన్నారు.సమన్యాయం సామాజిక న్యాయం అనే అంశాలను,టిడిపి,వైసిపి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వారి మేనిఫెస్టోలో చేర్చాలని తులసి రామ్ యాదవ్ కోరారు. మహిళ సాధికారిత సాధించాలంటే మహిళలకు విద్య, ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. నామినేటెడ్ పోస్టులలోను, నామినేటెడ్ వర్కులలోను, కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలలోను, గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకాలలోను, స్థానిక సంస్థల ఎన్నికలలోను మహిళలకి 50 శాతం కల్పించాల్సి ఉందన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేసే క్రమంలో కులవివక్షను విడనాడాలని, కౌలు రైతులు అంటే వారు ఏ సామాజిక వర్గంవారు అయినా పేదవారేనని చెప్పారు. ధనికులు కౌలు రైతులుగా ఉండరనే నగ్న సత్యాన్ని పరిశీలనలోనికి తీసుకొని కులవివక్ష లేకుండా ఓ.సి.కౌలు రైతులకు కూడా సమన్యాయం చేయాలి. స్థానిక సంస్థల బి.సి. రిజర్వేషన్లలో కూడా ఎ.బి.సి.డి. వర్గీకరణ తీసుకురావడం ద్వారా సంపూర్ణ బి.సి. సాధికారితకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్‌టిసి బస్సు ఢీ కొట్టి ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరులోని మార్కెట్ కూడలిలో పల్నాడు బస్టాండ్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యాడు. స్కూటిపై వెళ్తున్న వ్యక్తిని ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. స్కూటిపై వెళ్తున్న వ్యక్తి తలపై బస్సు వెళ్లడం వల్ల తల భాగం ఛిద్ర మైంది. తిరువూరు నుంచి గుంటూరు మీదుగా మం త్రాలయం వెళ్తున్న ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ జనం రద్దీగా ఉండే ప్రదేశంలో కూడా వేగంగా వెళ్తూ ఈ ప్రమాదం చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. బస్సు ఢీకొన్న సమయంలో అక్కడే ఉన్న స్థానికులు కేకలు వేస్తున్నా ఆగకపోవడం, కిందపడిన వ్యక్తి తలపైనే టైరు వెళ్లడం వల్ల తలభాగం, ముఖం గుర్తుపట్టలేని స్థితిలో ఛిద్రమైంది. మతుడు గుంటూరు నగరంలోని సంగడి గుంటలో నివాసం ఉండే అయూము (59) గా

గుర్తిం చారు. సంఘటన స్థలానికి చేరుకున్న లాలా పేట పోలీసులు, మృతదేహాన్ని పరిశీలించి గుంటూరు జిజిహెచ్ మార్చురీకి తరలించారు. ప్రమాద సమయంలో వెనక కూర్చున్న అయుము బండి నడిపిన అతని బంధువు సుభాని మద్యం సేవించి డ్రైవింగ్ చేయ డం వల్ల అయూమ్ బస్సు వెనుక టైరు కింద పడ్డాడని ఆర్‌టిసి డ్రైవర్ పోలీసులకు తెలిపారు. లాలాపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గురుభక్తిని చాటిన పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల లో1969 -74 సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఎస్వీఎన్ కాలనీ వెంకటేష్ గ్రాండ్ సమావేశ మందిరంలో సందడి చేశారు. 50 సంవత్సరాలు క్రితం తాము చదువుకున్న రోజులను గుర్తుచేసుకొని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాము విద్య నభ్యసించి స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా భావోద్వేగాలను మాటలతో పంచు కున్నారు. ఒకరినొకరు పలకరించుకొని నాటి స్నేహ బంధాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమ రూపశిల్పి జన చైతన్య హౌసింగ్ డైరెక్టర్ మాదల రత్నగిరి బాబు మాట్లాడుతూ తమ గురుదేవులు నేర్పిన విద్యా బుద్ధులతో వైద్యులు ఇంజనీర్లు న్యాయవాదులు

వ్యాపారవేత్తలు బ్యాంకర్లు వివిధ హోదాలలో పనిచేసే కుటుంబాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకున్నామని తెలియజేశారు. గురుదేవులు గడ్డి పార్టీ రామ మోహన్ రావు, కొరటాల ఇందిరా దేవి దంపతులు, గింజుపల్లి వరప్రసాదరావు, మందడపు పున్నయ్య లను పూలమాలలు, నూతన వస్త్రాల తో జ్ఞాపికలతో గురుపాద పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కోట బుల్లి కుమార్, చెన్నుపాటి వెంకటేశ్వరరావు, థామస్ చౌదరి, కావూరి ఈశ్వరచంద్ర తదితరులు పాల్గొన్నారు

పోషకాహారంతోనే ఆరోగ్యం సాధ్యం

ప్రజాశక్తి-గుంటూరు

మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం బట్టే ఉంటుందని, అనారోగ్య ఆహార అలవాట్లు అస్వస్థతకు దారి తీస్తాయనే విషయాన్ని గుర్తెరిగి ప్రవర్తించాలని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో జనరల్ ఫిజియన్ డాక్టర్ వెంకటేష్ పులివర్తి మాట్లాడుతూ అన్నారు.అవగాహన కార్యా లయంలో ఆదివారం జరిగిన ఆరోగ్య సభలో డాక్టర్ వెంక టేష్, దంత వైద్యులు డాక్టర్ కొండా ప్రత్యూష పాల్గొన్నారు. కార్యక్రమానికి టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవ హరించారు.డాక్టర్ వెంకటేష్ పులివర్తి మాట్లాడుతూ అన్ని అనారోగ్య సమస్యలకు ముఖ్య కారణం మనం తీసుకునే ఆహారమే అని అన్నారు. శారీరక శ్రమ లేకుండా ఆహారం ఎక్కువగా తీసుకోవడం వల్ల అదనంగా తీసుకున్న ఆహారం శరీరంలో కొవ్వులా చేరి చాలా అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందన్నారు. కావున శ్రమకు తగిన ఆహారం ఆరోగ్యానికి మంచిదన్నారు. తగు వ్యాయామం, జీవనశైలి, ఆహార నియమాల్లో మార్పులతో కీళ్లవాతం తదితర సమస్యలను అధిగమించవచ్చు అన్నారు.డాక్టర్ కొండా ప్రత్యూష మాట్లాడుతూ మనలో అత్యధికులు నిర్లక్ష్యం చేసేది దంత సమస్య అనీ, ఏదోలా పని జరిగినంత కాలం దంత సమస్యలకు వైద్యం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుంటామని, ఫలితంగా చిన్న సమస్యలు పెద్దవిగా మారి మనకు ఇబ్బందులు కలుగజేస్తాయని చెప్పారు. దంతాలు సరిగా లేకుంటే సరైన ఆహారం తీసుకోలేమని, తద్వారా కూడా అనారోగ్యానికి గురవుతామని చెప్పారు. దంత వైద్యం అంటే నొప్పితో కూడుకున్నది అని కొంతమంది నిర్లక్ష్యం చేస్తుంటారని, భయంతో వైద్యం తీసుకోవడం వాయిదా వేస్తుంటారని, కానీ నేటి అధునాతన వైద్యంలో నొప్పిలేకుండ చేసే పద్ధతులు వచ్చాయన్నారు. అనంతరం అవగాహన సభ్యులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ప్రత్యూషను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, హెూమియో వైద్యులు డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేష్

యువకుల ఘర్షణ

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల కేంద్రంలో దుగ్గిరాలలోని బృందావన్ హోటల్ సమీపంలో శనివారం రాత్రి జరిగిన ఘర్షణలో ఇరువురికి గాయాలయ్యాయి. ప్రస్తుతం క్షతగాత్రులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుగ్గిరాలకి చెందిన ఎద్దు కిషోర్ తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా మంచికలపూడికి చెందిన యశ్వంత్ అలియాస్ చంటి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్టు చెప్పారు. ఈ మేరకు విచారణ జరపనున్నట్లు చెప్పారు.

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి-తెనాలి

అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది పట్టుకున్నారు. వారు వెల్లడించిన వివరాలు ప్రకారం మారీస్పేటకు చెందిన మొహిద్దిన్ బాషా అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారంతో ఎస్ఇబి సిబ్బంది ఆదివారం దాడి చేశారు. అతని వద్ద నుంచి 24 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

'ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి శూన్యం'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి పాలనలో ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారని గుంటూరు పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర అన్నారు. ఆదివారం గుంటూరులోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి అరాచకాలు, అక్రమాలు, దోచుకోవడం, దాచుకోవడమే తప్ప అభివద్ధి చేసిందేమి లేదన్నారు. టిడిపి హయంలో అమలు చేసిన రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక ఏమయ్యాయని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో ప్రజల ఆదాయం ఏ మాత్రం పెరగలేదని వైసిపి నాయకుల ఆదాయంబాగా పెరిగిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, ఉద్యోగులకు జీతాలు పెరగలేదన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు, ఆస్తిపన్ను, చెత్తపన్నుతోభారం మోపడం తప్ప జగన్ వల్ల ఒరిగిందేమీ లేదన్నారు. టిడిపి నాయకులు కంచర్ల శివరామయ్య, ఉప్పుటూరి పేరయ్య, ఈరంటి వరప్రసాద్, కసుకుర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటి 'పెళ్ళికానుక' అందజేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి నియోజకవర్గ ప్రజలకు ఆలపాటి అందిస్తున్న పెళ్లి కానుక నేటికీ కొనసాగడం ముదావహమని పట్టణ ప్రముఖులు కొనియాడారు. 2023 జూన్ నుండి తెనాలి నియోజకవర్గంలో శ్రీకారం చుట్టిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెళ్లి కానుక ఆదరణ పొందింది. కుల, మతాలకు అతీతంగా నియోజకవర్గ ఆడపడుచుల పెళ్లికి మంగళ సూత్రం లేదా ఉంగరం బహుకరించడం ఒక ఆనవాయితి అయింది. ఆదివారం తెనాలి మండలం పెదరావూరు గ్రామానికి చెందిన దమ్ము జ్ఞానయ్య, అరుణ కుమారి దంపతుల కుమార్తె మాలతి, అంగలకుదురు గ్రామానికి చెందిన షేక్ హాబీ బుల్లా, చాన్ భీ దంపతుల కుమార్తె ఈషాభీ, తెనాలి 3వ వార్డు షేక్ ఫరీద్, సుభానిభీ దంపతుల కుమార్తె ఖరిష్మ, 14వ వార్డుకు చెందిన షేక్ మొహిద్దీన్, షాకీరా దంపతుల కుమార్తె షకీనాల వివాహం సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెళ్లి కానుక అంద జేశారు. ఉంగరంతో పాటు చీర, సారే లను గ్రామ టిడిపి నాయకులు అందజేశారు.

ఇంజినీరింగ్ సీటు పేరిట మోసం

ప్రజాశక్తి-తెనాలి

ఇంజనీరింగ్ లో సీట్ ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన వ్యక్తిపై పట్టణ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణానికి చెందిన జమీర్ ఖాన్ కుమారుడికి ఇంజ నీరింగ్ సీట్ ఇప్పిస్తానని మంగళగిరి కి చెందిన నాగ వెంకట స్వామి నమ్మబలికాడు. జమీర్ ఖాన్ నుంచి విడతలవారీగా రూ.2 లక్షల నగదును కాజేసి మోసం చేశాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

JAGARLAMUDI CHANDRAMOULI COLLEGE OF LAW
(Sponsored by Nagarjuna Education Society)
JKC Nagar, GUNTUR

Admmission Notification - Management Quota

Courses Offered	3 Year LL.B.	5 Year BALL.B.	5 Year BBA LL.B.
Total Seats	180	120	60
Management Quota	36	24	12
Qualification	OC : 45 %, BC : 42% SC/ST : 40% in Degree or its equivalent	OC : 45 %, BC : 42% SC/ST : 40% in Inter or its equivalent	OC : 45%, BC : 42% SC/ST : 40% in Inter or its equivalent

Application forms for admission are available in College. Admissions will be made on 27-01-2024.
For eligibility, admission and other details contact Principal : 98485 50353

V.Kuppu Swamy
Secretary & Correspondent

ANDHRA CHRISTIAN COLLEGE OF LAW
Sambasivapet, Guntur

SPOT ADMISSIONS

Afew seats are available in 3, 5 years LL.B. & LLM (2 Years) Courses
Application Forms are available in th College Office.
Spot Admissions on : 23 & 24-1-2024.
For Furthe Details, Please Contact Principal.
0863 - 2224720, 93986 94803,98490 18594

G.Elisha
Correspondent

JAGARLAMUDI CHANDRAMOULI COLLEGE OF LAW
(Sponsored by Nagarjuna Education Society)
JKC Nagar, GUNTUR

SPOT ADMISSIONS

A Few seats are available in 3 Year LL.B., 5 Year BA LL.B. and 5 Year B-BA LL.B. Courses.
Spot Admissions on 27-01-2024
For eligibility, Admission and other details contact Principal : 98485 50353.

V.Kuppu Swamy
Secretary & Correspondent

ANDHRA CHRISTIAN COLLEGE OF LAW
Sambasivapet, Guntur
Admission Notification - 20234. Management Quota

Courses Offered	3 Year LL.B.	5 Year LL.B.	2 Year LL.B.
Total Seats	180	80	20
Management Quota	32	16	4
Qualification	45% Marks in Degree or an equivalent Exam	45% Marks in Inter or an equivalent exam	50% Marks in LL.B.

LAWCET Qualificartion not required for Management Quota
Applications forms for admission through Management Quota are available in the college. The last date for submitting the filled in application is 29-1-2024.
For Further Details, Please contact Principal. 0863 - 224720, 93986 94803,98490 18594

G.Elisha
Correspondent

సమావేశంలో మాట్లాడుతున్న కె.శ్రీనివాసరావు

ఉద్యోగుల పెన్షన్‌పై రాజకీయ పార్టీల వైఖరి చెప్పాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సెప్టెంబర్ 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేసే విషయంలో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టంగా తెలియజేయాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా ఆఫీస్ బేరర్లు రాష్ట్ర కౌన్సిలర్ల సమావేశం జరిగింది. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. విజయ సారథి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 28న పాత పెన్షన్ సాధన సభ రాజమండ్రిలో జరగనున్న నేపథ్యంలో ఈ సభకు అన్ని రాజకీయ పార్టీల నాయకత్వాన్ని ఆహ్వానించామని, పాత పెన్షన్ అమలకు తమ వైఖరిని ఆయా పార్టీలు స్పష్టం చేయా లని కోరారు. ఎవరైతే ఈ రాష్ట్రంలో సిపిఎస్ రద్దుచేసి లక్షలాది ఉద్యోగుల ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేస్తారో వారికే ఉద్యోగుల మద్దతు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ నెల 24న జిల్లా కేంద్రం నరసరావుపేటలో బకాయి సాధన కోసం ఉపాధ్యాయులతో బహిరంగ ప్రదర్శన ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బుల కోసం కూడా ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి రావడంపై విచారం వ్యక్తం చేశారు. బకాయిలు సాధన నిమిత్తం యుటిఎఫ్ చేస్తున్న దశల వారి పోరాటాలలో పాల్గొంటున్న వారిని అక్రమంగా అరెస్టులు చేయడం శోచనీయమన్నారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ హక్కులను అమలు చేయడం ప్రభుత్వ కనీస కర్తవ్యమన్నారు. న్యాయమైన కోరికల సాధన కోసం నిరసనలు ఉద్యమాలు చేసే హక్కు ఉద్యోగులకు ఉందన్నారు. పాత పెన్షన్ అమలు చేయాలని పెండింగ్ ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 31 నుండి వచ్చే నెల 3 వరకు నరసరావుపేటలో రీలే నిరాహార దీక్షలు చేపట నున్నట్టు చెప్పారు. సమావేశంలో కోశాధికారి జె.వాల్యా నాయక్ ఆర్థిక నివేదికను జిల్లా గౌరవ అధ్యక్షులు కె. శ్రీనివాస రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. జిల్లా సహాధ్యక్షుడు ఎం.మోహన్‌రావు, ఎ.భాగ్యశ్రీదేవి, జిల్లా కార్యదర్శిలు ఎ.తిరుపతి స్వామి, ఎం.రవిబాబు, చిన్నం శ్రీనివాసరావు, అజయ్ కుమార్, నాసర్ రెడ్డి, ఉషా సౌరిరాణి, ఏ శ్రీనివాసరావు, కె ప్రకాశరావు, షేక్ జిలాని, కిషోర్, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

23, 24 తేదీల్లో అంతర్ కళాశాలల

నెట్‌బాల్, బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 23,24 తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నెట్ బాల్,బాల్ బ్యాడ్మింటన్(పురుషుల) పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకట్రావు తెలిపారు. ఈ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లాలోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంపిక అనంతరం అంతర విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గొంటారన్నారు.

వినుకొండ మండలంలోని విఠమరాజుపల్లిలోని చెరువులో అంగన్వాడీల జలదీక్ష

'జగన్ మమ్మల్ని నిండా ముంచేశారు'

41వ రోజుకు అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక సురేష్ మహల్ రోడ్డులో అంగన్వాడీల సమ్మె కొనసాగింది. సమ్మెలో భాగంగా జల దీక్ష చేశారు ఈ కార్యక్రమాన్ని వినుకొండ మండలంలోని విటమరాజుపల్లిలోని చెరువులో నిర్వహించి.. నినాదాలు చేశారు. 'జగన్ మమ్మల్ని నిండా ముంచేశారు' అని నినాదాలు చేశారు. 41 రోజులు గడిచినా చలించని ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు. ఈ సందర్భంగా జిల్లా అంగన్వాడీ ట్రెజరర్ ప్రసన్న మాట్లాడుతూ తమ సర్వీసులో ఇంతటి నిరంకుశ వైఖరి కలిగిన ప్రభుత్వాన్ని తాము చూడ లేదన్నారు.

నరసరావుపేటలో సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న మెటిల్డాదేవి

డి.బీబులు, ఎన్.కృష్ణకుమారి, నిర్మల, హరిత ,శ్రీదేవి, నగ రాజకుమారి హాజరై వారి నిరసన వ్యక్తం చేశారు.

కార్యాలయంలో కింద కూర్చుని నిరసన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పని ఉంటే ఆదివారం నాడు, పండగ రోజుల్లో కూడా పని చేస్తా మని, తాము ఎవరికి బెదిరింపు ఫోన్ కాల్స్ చేయడం లేదని, వారంతట వారే వచ్చి విధుల్లో చేంతామంటేనే లెటర్లు తీసుకుంటున్నామని నాదెండ్ల సిడిపిఒ శాంత కుమారి అన్నారు. అంగన్వాడీల చేత జాయినింగ్ రిపోర్టు తీసుకుంటున్నారన్న సమాచారం తెలుసుకుని ఆదివారం అంగన్వాడి యూనియన్ నాయకురాలు జి. సావిత్రి, సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, అంగన్వాడీ కార్యకర్తలు నాదెండ్ల సిడిపిఒ కార్యాలయానికి వెళ్లి విచారించారు. అనధికారికంగా ఫోన్లు చేయించడం, ఇచ్చిన నోటిస్ టైం అయిపోయిందని వెంటనే జాయిన్ అయితే ఉద్యోగం ఉంటుందని లేకపోతే పోతుందని పలు మార్లు హెచ్చరికలు చేయాల్సిన అవసరం ఏంటని నాయకులు ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ ఆదివారాలు కార్యాలయాలు తీసి పనులు చేసిన దాఖలాలు లేవని నాయకులు అన్నారు. ఇందుకు సిడిపిఒ సమాధానం చెప్పలేదు. 'మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అంగన్వాడీల దీక్షలను భగ్నం చేయాలనే ఉద్దేశంతో అంగన్వాడీలకు ఒకరికి తెలియకుండా మరొకరికి చెప్పడం సబబు కాదని నాయకులు ఈ సందర్భంగా అధికారికి చెప్పారు. అనంతరం నాయకులు అంగన్వాడీ లతో మాట్లాడారు. 41 రోజు లుగా నిరా హార దీక్షలు చేస్తున్నా అధి కారులు అంగన్వాడీలను ఏమార్చి ఉద్యోగాలలో జాయిన్ చేసుకుంటున్నారని, ఉద్యమాన్ని నీరుకార్చే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. జాయిన్ చేరేందుకు వచ్చిన వారికి నచ్చజెప్పి, వారితో పాటు అక్కడే కింద కూర్చుని నిర సన తెలిపారు.

చిలకలూరిపేటలోసిడిపిఒ శాంతకుమారితో మాట్లాడుతున్న నాయకులు

కనికరంలేని ప్రభుత్వం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కార్మికులు కార్మిక సంఘాలు చేపడుతున్న సమ్మెల పట్ల ప్రభుత్వ సానుకూలంగా స్పందించి డిమాండ్లు పరిష్కరించాల్సి ఉండగా బెదిరింపు ధోరణి , మొండివైఖరి ప్రదర్శిస్తోందని కార్మిక సంఘాల నాయకులు మండిపడ్డారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు నరసరావుపేటలోని స్థానిక గాంధీ పార్క్ వద్ద ధర్నాచౌక్ లో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా శ్రామిక మహిళా సమ న్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి శివ కుమారి, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డా దేవిలు మాట్లాడుతూ వివిధ రూపాలలో వివిధ రకాల ప్రదర్శన ద్వారా నిరసన తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి కనికరం లేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అంగన్వాడీలు స్కీం వర్కర్లు కుటుంబ సభ్యులు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్రలు చేయడం దుర్మార్గ మన్నారు. అంగన్వాడీలను భయపెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె ఆపించేందుకు ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడినా డిమాండ్లు నెర వేర్చే దాక సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం విజయ వాడలో నిరవధిక నిరాహారదీక్ష చేపట్టిన తమ యూనియన్ నాయకులను బేష రతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సత్తెనపల్లిలో సమ్మె శిబిరంలో లెనిన్‌కు నివాళులర్పిస్తున్న చిత్రం

సమ్మె శిబిరంలో లెనిన్‌కు నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక తాలూకా సెంటర్లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో ప్రపంచ కార్మిక ఉద్యమ నేత లెనిన్ శత వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ లెనిన్ పోరాట స్ఫూర్తితో అంగన్వాడీలు పోరాడి తమ డిమాండ్‌లు సాధించాలని అన్నారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జడ రాజకుమార్,అంగన్వాడి సత్తెనపల్లి ప్రాజెక్టు అధ్యక్షులు గుజ్జర్లపూడి సుజాత, అంగన్వాడీలు ధనలక్ష్మి, రమాదేవి, ఉమా మహేశ్వరి, భవాని, అరుణ ,నజీమా, పద్మావతి, అరుణ కుమారి పాల్గొన్నారు.

కరపర్రులో మలేరియా సర్వే

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని కనపర్రులో ఆదివారం మలేరియా క్యాంపు, మలేరియా సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో జిల్లా ీ, మండల ఆరోగ్య శాఖాధికారులు, విలేజ్ డాక్టర్, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. గ్రామంలో నీటి నిల్వలను పరి శీలించి అవసరమైన వారికి మందులు అందజేశారు మురుగు నీటి నిలువల వద్ద బ్లీచింగ్ చల్లించారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాంతారావు పాల్గొన్నారు.

తెనాలి శిబిరంలో ప్రతిజ్ఞ

పెదనందిపాడులో రోడ్లూడ్చి నిరసన నాయకులకు నోటీసులు ఇస్తున్న ఎఎస్ఐ శ్రీనివాసరావు

సమ్మె శిబిరంలో అంగన్వాడీల ప్రతిజ్ఞ

తాడేపల్లి

పెదకాకాని

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రభుత్వం, అధికారులు ఎంత బెదిరించినా, ఎన్ని ఒత్తిళ్ల తెచ్చినా తాము మాత్రం సమ్మె విరమించబోమని అంగన్వాడీలు శపథం చేశారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించి, రాష్ట్ర నాయకత్వం ప్రకటించే వరకూ ఐక్యంగా ఉద్యమిస్తామని ఆదివారం తెనాలి సమ్మె శిబిరంలో ప్రతిజ్ఞ చేశారు. స్థానిక స్థానిక వివిఎస్సార్ అండ్ ఎన్విఆర్ కాలేజీ ఎదుట నిర్వహిస్తున్న సమ్మె శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ విజయవాడలో నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న నాయకుల ఆరోగ్యం పట్ల ఆందోళన వెలిబుచ్చారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చలనం లేదని మండిపడ్డారు. అనారోగ్యానికి గురైన నాయకులు కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిబిరంలో ప్రతిజ్ఞ చేశారు. యూనియన్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని, భ్రమలకు, నిర్బంధాలుకు వత్తిళ్లకు లొంగభోమని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్‌వలి, కె.బాబుప్రసాద్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎవిఎన్ కుమారి, తెనాలి అధ్యక్షులు అనూరాధ, పి.పావని, నళిని, జయలక్ష్మి, సీత, హసీనా బేగం, నాగమణి, శాంతకుమారి, జానకి, రాధిక, శాంత కుమారి, పుష్పలత, పర్వీన్, చంద్రిక, పర్వీన్, శైదా, ఆదిలక్ష్మి, స్వర్ణ, శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్

సమ్మె శిబిరం కొనసాగుతోంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు వీధులను ఉడ్చి నిరసన తెలిపారు. యూనియన్ మండల సంఘ అధ్యక్ష కార్యదర్శులు శివపార్వతి శ్రీదేవి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా సోమవారం సిఎం ఇల్లు ముట్టడిలో పాల్గొన రాదంటూ ఆదివారం రాత్రి పెదనందిపాడులో అంగన్వాడీ, ప్రజా సంఘాల నాయకులైన శివపార్వతి, శ్రీదేవి, వెంకటశివ, వెంకట సుబ్బారావుకు ఎఎస్ఐ శ్రీనివాసరావు నోటీసులు ఇచ్చారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

స్థానిక ప్రధాన సెంటర్లో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడారు. యూనియన్ అధ్యక్షులు గోపి, మల్లారెడ్డి, పూర్ణరెడ్డి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

అంగన్‌వాడీలు సమ్మె 41వ రోజుకు చేరుకుంది. మరింత పట్టుదలగా సమ్మెలో పాల్గొంటున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వి.దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు సార్లు చర్చలకు పిలిచి ఆ ఒక్కటి అడక్కు అన్నట్లు జీతాల పెంపుదల మీద నిర్ణయం ప్రకటించకుండా నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌కె ఫాతిమ, తబిత, మాణిక్యం, కిరణ్మయి, జసంత, సుజాత, నాగలక్ష్మి, శ్రీదేవి, ఆశ్విని పాల్గొన్నారు.

పొన్నూరు

తాడికొండ

ప్రజాశక్తి - తాడికొండ

స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సమ్మె శిబిరం కొనసాగుతోంది. విధుల్లో చేరాలంటూ అధికారులు ఒత్తిడి పెడుతున్నారని, అయినా తాము సమ్మెను విరమించ బోమని అంగన్వాడీలు ఉద్ఘాటించారు. నాయకులు విజయదుర్గ, రాజకుమారి, ప్రేమకుమారి, శంషాద్, సామ్రాజ్యం, రైతు సంఘం, సిఐటియు నాయకులు గాంధీ రామ్మోహనరావు, భాస్కరరావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరం కొనసాగుతోంది. సిఐటియు మండల కార్యదర్శి ఎన్.రమేష్‌బాబు మాట్లాడారు. ఎంవి సుకన్య, హైమావతి, రామలక్ష్మి, సుజాత, ఆదిలక్ష్మి, దుర్గ పాల్గొన్నారు.

టిడిపితోనే బీసీలకు అండ

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రంలో బీసీలు ఈ రోజు తలెత్తుకు తిరుగుతున్నారంటే టిడిపి ప్రోత్సాహమే కారణమని ఆ పార్టీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావుయాద్ అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. మంగళగిరిలో ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్ గెలిపించాలని కోరారు. సమావేశంలో కె.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె బాజీ పాల్గొన్నారు.

ఘనంగా రాజా పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తెలుగు రైతు గుంటూరు జిల్లా అధ్యక్షులు పెనుమాకకు చెందిన కళ్లం రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కె.మధు, వి.బాబు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై దశల వారీ పోరాటం

ప్రజాశక్తి-గుంటూరు

పెన్షనర్ల సమస్యలపై దశల వారీ పోరాటాలు చేయనున్నట్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానిక తాలూకాలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 25న అన్ని తాలూకా కేంద్రాల్లో ధర్నాలు, 29వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నాలు, ఫిబ్రవరి 5న విజయవాడలో రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 70 ఏళ్లు, 75 ఏళ్లు నిండిన పెన్షనర్లకు ఆడిషనల్ క్వాంటమ్ పెన్షన్ తగ్గింపు గురించి, డిఆర్ అరియర్లు, పిఆర్‌సి అరియర్లు, ఇహెచ్ఎస్ కార్డులపై వైద్యం సమస్యలు, తదితర సమస్యలపై గతంలో అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని, ఈ నేపథ్యంలో దశల వారీగా రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు నిర్ణయించినట్లు చెప్పారు. కావున ధర్నాలలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం రాష్ట్ర సలహాదారులు కె.దాలినాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసు, కోశాధికారి టి.వి.ఎస్.ఎస్.ఆర్.ఎ శర్మ పాల్గొన్నారు.

సమావేశం మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ట్రాఫిక్ నిబంధనలపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-తెనాలి రూరల్

తెనాలి ప్రాంతంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై కౌన్సెలింగ్ నిర్వహించినట్లు వన్‌టౌన్ సిఐ జి.దశరథరామారావు తెలిపారు. ఆదివారం చెరుకుపల్లి బస్‌స్టాండ్ సమీపంలో ఆటోవాలాలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రహదారిపై వాహనాలు నిలపరాదన్నారు. ఆటోలో పెట్టుకునే సౌండ్ బాక్స్‌ల కారణంగా శబ్ద కాలుష్యం పెరుగుతుందని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం నేరమన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఆటో డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న సిఐ దశరథరామారావు

బాలశౌరికి స్వాగతం పలుకుతున్న జనసేన, టిడిపి నాయకులు

రాజకీయంగా ఓ నమాలు నేర్చింది తెనాలిలోనే : ఎంపీ బాలశౌరి

ప్రజాశక్తి-తెనాలి

రాజకీయంగా ఓనమాలు నేర్చింది తెనాలి పార్లమెంటరీ నియోజకవర్గంలోనేనని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. వైసిపిని వీడి జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ సందర్శనకు వెళ్తూ ఆదివారం తెనాలి వచ్చారు. ఆయనకు సంఘం జాగర్లమూడి నుండి జనసేన, టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికి ర్యాలీగా అనుసరించారు. అంగలకుదురు కూడలిలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి బాలశౌరి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. వైసిపిని వీడి జనసేనలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికలలో పోటీ చేసే ముందు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. తనకు అపూర్వ స్వాగతం పలికిన టిడిపి, జనసేన శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ యూత్ కన్వీనర్ వి.మురళి, ఎస్.గిరి, కె.నాగభూషణం, కె.మురళీకృష్ణ, షేక్ సాయిబాబు, ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి

భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) రూపొందించిన 2024 కేలండర్‌ను స్థానిక కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్.గణేష్, ప్రజా సంఘాల నాయకులు పి.బాలకృష్ణ, ఎం.బాలాజి, కె.వెంకటరావు, జి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా అంజిరెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి

వైసిపి తాడేపల్లి పట్టణ కమిటీని ఆ పార్టీ ఎంటిఎంసి అధ్యక్షులు డి.వేమారెడ్డి ఆదివారం ప్రకటించారు. ఆ మేరకు తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం సమీపంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా మేకా అంజిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా సింకా గంగాధరరావు, కార్యదర్శిగా ఎమ్‌డి గోరేబాబు, పట్టణ సభ్యులుగా మరో 13 మంది ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య, కార్యదర్శి బాజీ గంగాధరరావు, పి.కృష్ణమూర్తి, డి.విజయశ్రీ, స్నేహ సంధ్య, మాజీ వైస్ చైర్మన్ డి.రామకృష్ణారెడ్డి, ఎం.అబ్బు పాల్గొన్నారు.

రక్తపరీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

ఉచితంగా రక్తపరీక్షలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర సంపదను సిఎం జగన్మోహన్ రెడ్డి కొల్ల గొడుతున్నారని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. సత్తెనపల్లిలోని 19వ వార్డులో టిడిపి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తపరీక్షల శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారా యణ మాట్లాడుతూ పేదల కోసం ఉచిత రక్తపరీక్షల శిబిరాన్ని ఏర్పాటు అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా మామిడి వెంకటేశ్వరరావును అభినందించారు. ఇదిలా ఉండగా, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక 19 20 21 వార్డులకు చెందిన వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహన కార్యదర్శి యెలినేటి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతు కూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కె.రామకృష్ణ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ బాషా, జానీ,బాబు పాల్గొన్నారు.

బీసీలకు అండగా ఉంటాం: టిడిపి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

తెలుగుదేశం పార్టీ బీసీలకు అండగా వుంటుందని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నాడు.సత్తెనపల్లి పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు .సత్తెనపల్లి పట్టణం,ముప్పాళ్ల మండల జయహో బీసీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీ లను అవమాన పరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.



పరుచూరి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి

శ్రీవాసవి నిత్యాన్న సత్ర వానప్రస్తాశ్రమ సేవాసమితిలో పరుచూరి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహాన్ని ఆదివారం సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నిమ్మా విజయ సాగర్ బాబు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

యోగా గురువు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

యోగా గురువు పోస్టులకు ఆసక్తి గల అనుభవం కలిగిన స్త్రీ,పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు మండలంలోని చాగంటివారిపాలెం ఆయుష్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ పి.సరళ తెలిపారు.అభ్యర్థులు యోగా లో పిజి లేదా డిప్లొమా చేసిన వారు అర్హులని, నెలలో పురుషులకు 32 గంటలు, స్త్రీలకు 20 గంటల పని దినాలుగా నిర్ణయించామని, పురుషులకు రూ.8,000, స్త్రీలకు రూ.5,000 జీతం ఇవ్వనున్నట్లు వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు వివరాల కోసం ఫోన్ నెంబర్ 9441504980లో సంప్రదించాలని కోరారు.

బాలోత్సవాల స్ఫూర్తిని కొనసాగించాలి

- 5న నాజర్ జయంతి రోజున బాలబాలికలకు బుర్రకథ వర్క్‌షాప్
- మార్చి 8న మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న బాలోత్సవాల అధ్యక్షులు రాజారెడ్డి

పల్నాడు బాలోత్సవాల స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ కోరారు. స్థానిక పల్నాడు రోడ్డులోని అక్స్ఫర్డ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో ఇటీవల పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగిన బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమం విజయవంతం కావడంపై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ 23,24 బాలోత్సవాలు తొలిసారి నిర్వహించినప్పటికీ పల్నాడు జిల్లాలో నిర్వహించిన బాలోత్సవాలలో 7 వేల మంది బాలబాలికలు పాల్గొన్నారని,11 వేలమంది అతిథులకు భోజనాలు ఏర్పాటు చేయడం, జిల్లాలోని 28 మండలాల నుండి బాల బాలికలు పిల్లల పండుగలో పాల్గొనడం గొప్ప విషయమని చెప్పారు. నేడు విద్య కొనుక్కునే సాధనంగా మారిందని, ర్యాంకుల కోసం పోటీలు పడే పరిస్థితి బాలబాలికల్లో కల్పించడం దారుణమన్నారు. ప్రశ్నించడాన్ని చిన్నతనం నుంచే పిల్లలకు నేర్పాలని, నేటి ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం లో మంచి విషయాలు ఉన్నప్పటికీ చాలా చెత్త విషయాలు కూడా వస్తున్నాయన్నారు. విద్యా వ్యవస్థ మొత్తంలో బాలబాలికలని స్వేచ్ఛగా వికసించేలా అవసరమైన పద్ధతులను తీసుకురావాలని అన్నారు. అందుకోసం రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది పిల్లలను బాలోత్సవాల్లో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కృషి చేస్తోందని చెప్పారు. పల్నాడు బాలోత్సవం కమిటీ పిల్లల పండుగను విస్తరింప చేయాలని కోరారు. పల్నాడు బాలోత్సవాల నిర్వహణలో ముఖ్యపాత్ర నిర్వహించిన ఆక్స్‌ఫర్డ్ రాజారెడ్డి, కట్టా కోటేశ్వరరావు, గౌస్ మొహిద్దీన్, జి.శ్రీనివాసరావు, సాంబ మాస్టారు, పల్నాడు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్ వలి, ఆర్గనైజర్లుగా వ్యవహరించిన పలువురు టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

పల్నాడు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న బుర్రకథ పితామహుడు నాజర్ జయంతి సందర్భంగా బుర్రకథలు నేర్పించ డానికి వందమంది బాలబాలికలకు వర్క్ షాప్ నిర్వ హించాలని, మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా మహిళలకు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు కామినేని రామారావు, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, కోయ రామారావు, జి సి డి వో డి.రేణుక , భాగేశ్వరి దేవి, మల్లికా బేగం, ఆయేషా సుల్తానా డాక్టర్ నాగేశ్వరరావు, రమణ, శివ శంకర్, రమేష్, భీష్మారావు, ఏసు మేరీ, సుజాత, రాజశేఖర్ పాల్గొన్నారు.

అన్నవరంలో కోడెల విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా/రొంపిచర్ల

రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపును ఎవరు ఆపలేరని టిడిపి, జనసేన కలిసి రాష్ట్ర వ్యాప్తంగా 140 అసెంబ్లీ సీట్లకు పైగా గెలుపొందడం తథ్యమని టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. రొంపిచర్ల మండలంలోని అన్నవరంలో కోడెల యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ సభాపతి దివంగత డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ కోడెల తనయుడు డాక్టర్ కోడెల శివరామకృష్ణ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం నుండి అన్నవరం వరకు టిడిపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. కోడెల విగ్రహాన్ని డాక్టర్ చదలవాడ అరవిందబాబు,టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్, టిడిపి సీనియర్ నాయకులు రావెల సత్య నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలలో డాక్టర్ కోడెల చేసిన అభివృద్ధి ఎవరూ చెరపలేరన్నారు. ప్రతి నాయకుడు కోడెలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. వైసిపి 56 నెలల పాలనలో రాష్ట్ర అభివృద్ధిపై ఎటు వంటి దృష్టి సారించలేదని, టిడిపి నేతలపై అక్రమ కేసులు పెట్టడం, మద్యం ఇసుక మట్టి మాఫియా ద్వారా వేల కోట్లను కొల్లగొట్టారని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ వర్గాలను, స్కీం వర్కర్లను కార్మి కులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని నగదు బదిలీ పథకాలను ఎరగా వేసి రాజకీయ లబ్ధి పొం దాలని చూస్తున్న వైసీపీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. కోడెల శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉపాధి అవకాశాలు లేక యువత వలస బాట పట్టారని,యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం పంచభూతాలను అమ్ముకుంటోందని విమర్శించారు.

సిఐటియు నాయకుల గృహనిర్బంధం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లును పోలీసులు ఆదివారం ముందస్తు గృహనిర్బంధం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి చేయకూడదనే నిబంధనతో సోమవారం విజయవాడలో 42వ రోజు అంగన్వాడీల ఆమరణ నిరాహార దీక్షలకు మద్దతుగా వెళ్లనీయకుండా ఈ అరెస్టు చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణ సీఐ సీతారామయ్య పోలీస్ స్టేషన్‌కు పిలిచారని, ఆదివారం రాత్రి 8 గం టల నుంచే తనను పోలీస్ స్టేషన్లో ఉంచి రాత్రి 9.20 గంటలకు గృహ నిర్బంధంలో ఉంచుతున్నట్లు చెప్పారని అన్నారు. అక్రమ నిర్బంధాలతో ఉద్యమాన్ని ఎవరూ ఆపలేరని చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

అసమ్మతి నేతలతో డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి

ఎమ్మెల్యేపై అసమ్మతి నేతల భేటి

ప్రజాశక్తి-నరసరావుపేట

నరసరావుపేట నియోజకవర్గంలో వైసిపి అసమ్మతి నేతలు తాజాగా ఆదివారం సమావేశమయ్యారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై వ్యతి రేకతతో ఉన్న సీనియర్ నేత డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి తన రాజ కీయ భవిష్యత్తుకు తక్షణ కార్యాచరణ కోసం మరోసారి సమా వేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న ఏకపక్ష ధోరణిపై మరోసారి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం. ఎంపి (రాజ్యసభ సభ్యులు)ఇటీవల ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఇరు వురు నేతలతో భేటి ఏర్పాటు చేసి గోపిరెడ్డికి మళ్లీ నరసరావుపేట అసెంబ్లీ సీటు కేటా యిస్తున్నట్లు, ఆయన గెలుపునకు సహకరించాలని కోరారు. తమ నిర్ణయం చెప్పేందుకు కొంత సమయం కావాలని చెప్పి, తాజాగా ఆదివారం అసమ్మతి నేతలు భేటీ కావడం గమనార్హం.

గోలి వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి

రూ.2 కోట్లతో ప్రతిపాదనలు

ప్రజాశక్తి - రెంటచింతల

గోలి గ్రామ సమీపంలోనే గోలి వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారుల ఆమోదానికి పంపినట్లు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం గోలి గ్రామంలో ఓ వేడుకలో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా వాగు పొంగటం రాకపోకలు నిలిచిపోవడం జరుగుతున్న నేపథ్యంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు అలాగే, జట్టిపాలెం గ్రామం నుంచి మల్లవరం వరకు మిగిలిన రహదారి నిర్మించే నిమిత్తం తుఫాన్ అత్యవసర పథకం కింద రూ.35 లక్షలు విడుదలయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు గోలిలో ఇప్పటికే మూడు కోట్లతో భవన నిర్మాణాలు పూర్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పురంశెట్టి సత్యనారాయణ, గురవయ్య, సర్పంచ్ మున్నా చంద్రం, వైసిపి మండల కన్వీనర్ జి.బ్రహ్మారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, జి. భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జంగా వ్యాఖ్యలు సరికాదు : రాజనారాయణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపిలో యాదవులకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అనడం విడ్డూరంగా ఉందని గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారయణ చెప్పారు. మిర్చి యార్డులో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గురజాల సీటు ఇవ్వకపోవడం వల్లే జంగాకు ఎమ్మెల్సీ, మండలిలో విప్ పదవి ఇచ్చారన్నారు. ఇప్పుడు మళ్లీ గురజాల సీటును కోరడం, అధిష్టానం నిర్ణయం ప్రకటించకముందే కుల సంఘాలతో సమావేశంపెట్టి అన్యాయం జరిగిందని చెప్పడం తగదన్నారు. జిల్లాలో గత ఐదేళ్లలో యాదవులకు చేసిందేమిటనీ ఆయన జంగాను ప్రశ్నించారు. సామాజిక న్యాయం అమలు జరిగిందని నిన్న మొన్నటి వరకు వైసిపి బిసి సంఘం అధ్యక్షులుగా చెబుతూవచ్చిన జంగా ఇప్పటికిప్పుడు యాదవులకు గుర్తింపు లేదని అనడం తగదన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో యాదవులకు తగిన ప్రాతినిధ్యం కల్పించారని ఇప్పటికే పలు ఎంపి, ఎమ్మెల్యే స్థానాలకు బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.

దీర్ఘకాలికంగా నిలిచిన నియామకాలు

మార్కెట్ యార్డును వేధిస్తున్న సిబ్బంది కొరత

ప్రజాశక్తి - దుగ్గిరాల

లాభాల పంట పండిస్తున్న వ్యవసాయ మార్కెటింగ్ యార్డు సిబ్బంది కొరతతో అల్లాడుతోంది. ఉద్యోగ విరమణ చేసిన వారి స్థానంలో కొత్త వారిని నియమించకపోవడం, బదిలీపై వెళ్లిన వారి స్థానంలో మరొకరు రాకపోవడంతో మొత్తం పనిని పరిమిత సిబ్బంది పూర్తి చేయలేక సతమతమవుతున్నారు. ఏడాది పొడవునా క్రయ, విక్రయాలు జరిగే రెగ్యులేషన్ యార్డు కావడంతో ఇక్కడికి బదిపై రావడానికి ఎవ్వరూ సిద్ధమవడం లేదు. దీంతో 42 మంది సిబ్బంది ఉండాల్సిన యార్డులో ప్రస్తుతం సెక్రటరీ, ముగ్గురు సూపర్వైజర్లు, ఒక అటెండర్, ఒక వాచ్‌మెన్ మాత్రమే ఉన్నారు. మొత్తం 36 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఒక గ్రేడ్-2 సెక్రెటరీ పోస్టు పదేళ్లుగా ఖాళీగా ఉండగా యూడీసీ, ఎల్డీసీ, బిట్ క్లర్క్, గ్రేడర్, టైపిస్ట్ ఒక్కొక్క పోస్టు, జూనియర్ మార్కెటింగ్ అసిస్టెంట్లు 12 పోస్టులు, వాచ్‌మెన్ పోస్టులు 4, అటెండర్ పోస్టులు 3 ఖాళీగా ఉన్నాయి. ఇంకా 13 ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. 33 మంది ఉండాల్సిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల్లో 20 మంది ఉన్నారు. రాష్ట్రంలోని అతిపెద్ద యార్డుల్లో ఒకటైన రెగ్యులేటరీ మార్కెటింగ్ యార్డుకు ఒక్క వాచ్‌మెన్ మాత్రమే ఉండడం సిబ్బంది కొరత తీవ్రతకు తార్కాణంగా నిలుస్తోంది. యార్డు పరిధిలో ధాన్యం, మొక్కజొన్న పంట పండించే భూములు అధికంగా ఉన్నాయి. పంటల సీజన్‌లో చెక్‌పోస్టుల వద్ద సెస్ వసూలు విధులు నిర్వహించాలంటే సిబ్బంది ఏ మాత్రమూ సరిపోవడం లేదని ఉన్న సిబ్బంది వాపోతున్నారు.

యార్డు పరిధిలో 140 మంది లైసెన్సు కలిగిన వ్యాపారున్నారు. నాలుగు కోల్డ్ స్టోరేజీలు కాకుండా పలు గోడౌన్లు యార్డు పరిధిలో ఉన్నాయి. వీటన్నింటి పర్యవేక్షణకు సరిపడా సిబ్బంది లేరు. ఈ కారణంగా పంటను నిల్వ చేసి దానిపై రుణం ఇచ్చే రైతుబంధు తరహా పథకాలనూ అమలు చేయలేకపోతున్నారు. 2023-24 సంవత్సరం గాను యార్డు ఆదాయం రూ.3.23 కోట్ల లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.2.70 కోట్లు వసూలైనట్లు తెలిసింది. మరో రెండు నెలల్లో మిగతా మొత్తాన్ని వసూలు చేయాల్సి ఉంది. ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తే ఈ లక్ష్యాన్ని చేరడం పెద్ద కష్టం కాదని అంటున్నారు.

ఐక్యత అభివాదం చేస్తున్న నూతన కమిటీ

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గుంటూరు జిల్లా మంగళగిరిల పట్టణంలోని మార్కండేయ కళ్యాణ మండపంలో రెండ్రోజులపాటు జరిగిన రాష్ట్ర మహాసభ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బుగిడే మాధవస్వామి, ప్రధాన కార్యదర్శిగా పిల్లలమర్రి నాగేశ్వరరావు, కోశాధికారిగా బత్తూరి మోహనరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కడుపు కన్నయ్య, నీలూరి లక్ష్మయ్య, బి.వెంకటనారాయణ, జొన్నాదుల భారతి, సహాయ కార్యదర్శులుగా పామిశెట్టి గోవిందు, గొట్టిముక్కల బాలాజీ, పి.హరి, వై.పితాంబరధరరావు ఎన్నికయ్యారు. మరొక 35 మందితో నూతన కౌన్సిల్ ఏర్పడినట్లు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జె.చలపతి తెలిపారు.

ఎన్‌సిసి క్యాంపులో కెఎల్‌యు క్యాడెట్ల ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఫైరింగ్‌లో బహుమతిని అందుకుంటున్న షణ్ముఖి

ఎన్‌సిసి 10వ ఆంధ్ర బెటాలియన్ బాలికల 8వ సామూహిక వార్షిక శిక్షణా శిబిరం (సిఎటిసి)లో కెఎల్‌యు క్యాడెట్లు ప్రతిభ చూపారని బెటాలియన్ లెఫ్టినెంట్ పావని ఆదివారం తెలిపారు. క్యాంపులో భాగంగా పేరేచర్ల షార్ట్ రేంజ్‌లో నిర్వహించిన 0.22 గన్ ఫైరింగ్ విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు అత్యుత్తమ క్యాడెట్లని ఎంపిక చేశామని, కెఎల్ యూనివర్సిటీలో బిఎ ఎల్ఎల్‌బి ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు జె.షణ్ముఖి గన్ ఫైరింగ్‌లో ద్వితీయ బహుమతి సాధించారని తెలిపారు. షణ్ముఖి గన్ ఫైరింగ్‌తో పాటు నృత్య ప్రదర్శనలో ప్రథమస్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. పాటలు పాడడం, క్యాంప్ నిర్వహణ వంటి పలు రకాల విభాగాల్లో కెఎల్‌యు విద్యార్థినులు నవ్య, కల్పన, మైతి, పతకాలు సాధించగా ప్రెట్టో రాథోర్ ఉత్తమ క్యాడెట్‌గా ఎంపికైనట్లు తెలిపారు. 10వ జాతీయ ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ ద్వారా వరదలు, ప్రమాదాలు, భూకంపాలు, సంభవించినప్పుడు క్యాడెట్లు సమాజసేవలో తమ వంతు పాత్రను ఎలా నిర్వర్తించాలో ప్రదర్శన ద్వారా వివరించారని తెలిపారు. క్యాంప్ కమాండెంట్ ఎస్‌విఎస్ సుదర్శన్ ద్వారా వీరంతా పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. వీరిని వర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ హనుమంతరావు, లా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పవన్ కుమార్ అభినందించారు.

గ్రామాల్లో పర్యటిస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

వైసిపి మోసపూరిత మాటలు నమ్మొద్దు : రాజేంద్ర

ప్రజాశక్తి-కొల్లిపర

జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. ఆయన తలపెట్టిన ప్రజా యాత్రలో భాగంగా మండలంలోని చక్రాయపాలెం, జెముడుబాడు, దావులూరు గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు. జగన్ మోసపూరిత మాటలు మళ్లీ నమ్మొద్దని, ఆ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బి.చిన్నకోటిరెడ్డి, నాయకులు వి.సాంబిరెడ్డి, కె.అమృతరాజు, కె.కోటిరెడ్డి, సిహెచ్.సాయిబాబు, ఎ.వీరారెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి, బి.చంద్రిక, షేక్ రఫీ, పి.జోగేంద్ర పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం మా లక్ష్యం

శారదా కాలనీ వైద్యశిబిరంలో టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్

ప్రజాశక్తి - గుంటూరు

శిబిరానికి వచ్చిన వృద్ధులతో మాట్లాడుతున్న డేగల ప్రభాకర్

సాంకేతికత పెరిగిన నేపథ్యంలో ఎంత పెద్ద రోగమైన నయం చేసేందుకు ఇప్పుడు మందులు అందుబాటులో ఉన్నాయని, అయితే భయమే మనుషుల్లోని రోగాన్ని మరింత పెంచుతోందని టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. వైద్య రంగంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలను అందించడం తమ ఆశయమని చెప్పారు. గుంటూరు నగరంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరంలో భాగంగా శారదా కాలనీలోని 32వ లైన్‌లో మెగా శిబిరాన్ని నిర్వహించగా నలుగురు వైద్యుల బృందం 280 మందికి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆస్పత్రులకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేని పేదలు, వృద్ధుల కోసం నగరంలో ఇప్పటి వరకు ఆరు శిబిరాలను నిర్వహించామని, వీటికి విశేష స్పందన వస్తోందని, ముఖ్యంగా పేదలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. వైసిపి కేవలం మాటల ప్రభుత్వమని, ఏ ఒక్క ప్రభుత్వం వైద్యశాలలో కనీస సౌకర్యాలు లేవని, డాక్టర్లు కూడా అందుబాటులో లేరని విమర్శించారు. కార్యాక్రమమంలో డాక్టర్ అన్వేష్, డాక్టర్ రాజా, డాక్టర్ గోపి, డాక్టర్ పవన్, సిహెచ్.సింధు, ఎం.నరసింహారావు, వై.కిరణ్, ఎస్.రత్నం, ఎం.శ్రీను, కె.వెంకట్, ఎల్.ఆదాం, ఆర్.బాబురావు, బాజీ మాస్టర్, ఎన్.అమర్నాథ్, కె.శేఖర్, బి.రాధమ్మ, సిహెచ్.శ్రీను, కె.సుబ్బారావు, బి.శివరామ్, ఎ.ప్రసాద్‌బాబు, బి.శ్రీనివాసరావు, షేక్ సుభాని, జనసేన నాయకులు శ్యాం, కిషోర్, డి.భార్గవ్, వెంకటేశ్వర్లు, అశోక్ పాల్గొన్నారు.

మార్టిన్ భౌతికకాయం వద్ద నివాలులర్పిస్తున్న శ్రావణ్ కుమార్, అమరావతి రైతు జెఎసి నాయకులు పువ్వాడ సుధాకరరావు

గడ్డం మార్టిన్‌కు అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి - తుళ్లూరు : అమరావతి దళిత జెఎసి కన్వీనర్ గడ్డం మార్టిన్ లూథర్ భౌతికకాయాన్ని మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, అమరావతి బహుజన పరిరక్షణ సమితి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య, ప్రత్యేక హోదా,విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. గుండెపోటుతో శనివారం మృతిచెందిన మార్టిన్ అంత్యక్రియలు ఆయన సొంతూరైన మందడంలో ఆదివారం ముగిశాయి. అమరావతి జెఎసి నాయకులు పువ్వాడ సుధాకరరావు, దళిత జెఎసి, దళిత బహుజన జెఎసి నాయకులు పులి చిన్నా, చిలకా బసవయ్య, మహిళా జెఎసి కన్వీనర్ అంకం సువర్ణ కమల, తలతోటి సురేంద్ర, సరిగల డేవిడ్ రైతులు, మహిళలు కడసారి వీడ్కోలు పలికారు. అమరావతి ఉద్యమంలో మార్టిన్ దళితుల గొంతు వినిపించారని, ఎన్ని కేసులు పెట్టినా వెరవకుండా ఉద్యమంలో పాల్గొన్నారని కొనియాడారు. మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తదితరులు నివాళులర్పించారు.

సమస్యల పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో ప్రారంభమవుతుందని, ప్రజలు నేరుగా ఫిర్యాదులు, వినతులు అందించొచ్చని పేర్కొన్నారు.

భోజనం వడ్డిస్తున్న జయలక్ష్మి కుటుంబ సభ్యులు

న్యాయవాది వర్ధంతి సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పట్టణానికి చెందిన మహిళా న్యాయవాది బెల్లంకొండ జయలక్ష్మి వర్ధంతి సందర్భంగా పట్టణంలో పలువురు న్యాయవాదులు నివాళిలర్పించారు. శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానాన్ని స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేయగా కుటుంబీకులు భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాయర్ విజయ మాట్లాడుతూ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఎస్.రామారావు వద్ద శిక్షణ పొందిన జయలక్ష్మి ఉచితంగా కేసులు వాదించేవారని అన్నారు. ట్రస్ట్ సభ్యులు కె.శ్రీను, కిరణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

డ్యాన్స్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ఎంఎస్ కాలనీలో ఆదివారం నుంచి డ్యాన్స్ శిక్షణా శిబిరం ప్రారంభమైంది. మాస్టర్ చందు డ్యాన్స్ మాస్టర్‌గా వ్యవహరిస్తున్నారు. పిల్లలు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్దరాజు, గోపాలకృష్ణ, అనూష పాల్గొన్నారు.

మార్క్సిస్టు సిద్ధాంత ఆచరణకు మార్గదర్శి లెనిన్

శతవర్ధంతి సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సభలు - చిత్రపటాలకు పూలమాలలేసి ఘన నివాళులు

సత్తెనపల్లి


గుంటూరు


చిలకలూరిపేట

పిడుగురాళ్ల

క్రోసూరు

అమరావతి

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

వి.ఐ.లెనిన్ రచనలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని సిపిఎం కార్యాలయాల్లో ఆదివారం సభలు నిర్వహించి లెనిన్ చిత్రపటాలకు పూలమాలలేశారు. ఇందులో భాగంగా **గుంటూరు** బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ కారల్‌మార్క్స్, ఏంగెల్స్ రూపొందించిన కార్మికవర్గ సిద్ధాంతాన్ని ఆచరణలో సోవియట్ యూనియన్‌లో అమలు జరిపిన గొప్ప తత్వవేత్త లెనిన్ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతం ముడిపదార్థం కాదని ఆచరణకు మార్గదర్శి అని సోవియట్ విప్లవం ద్వారా నిరూపించారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్టంగా అమలు చేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేసిన మహానేత లెనిన్ అన్నారు. ఈనెల 21 నుండి ఏడాదిం పాటు లెనిన్ శతవర్ధంతి కార్యక్రమాలు వివిధ రూపాల్లో జరపాలని, లెనిన్ రచనల సారాంశాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లాలని కోరారు. నేడు దేశంలో కుల, మత, ప్రాంతీయ తత్వాలు చెరరేగుతున్నాయని, వీటికి వ్యతిరేకంగా లెనిన్ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, వై.నేతాజి, కె.నళినీకాంత్, ఇ.అప్పారావు, నాయకులు అక్బర్, వి.వి.కె.సురేష్, ఎమ్.ఎ.చిష్టీ, కె.నాగేశ్వరరావు, ఖాశింషహీద్, వై.కృష్ణకాంత్ పాల్గొన్నారు. పాతగుంటూరులోని కార్యాలయంలో స్థానిక శాఖ కార్యదర్శి ఎస్.కార్తీక్ అధ్యక్షతన సభ నిర్వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజీ మాట్లాడారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్టంగా అమలు చేసి, ప్రపంచంలోనే తొలి సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేసిన మహానేత లెనిన్ అని చెప్పారు. ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు గంగాధరరావు మాట్లాడుతూ సిద్ధాంతాన్ని చదవడమే కాక ఆచరణలో అమలులో పెట్టిన విప్లవ యోధుడు లెనిన్ అని కొనియాడారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ మాట్లాడుతూ మొదటిసారి కమ్యూనిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేసి పేదలకు విస్తృత సేవలందించారని చెప్పారు. టి.శ్రీనివాస్, రమణ, వాస్తవ్, కుమార్ పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన **నరసరావుపేట** పట్టణం స్థానిక కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ అధ్యక్షత వహించారు. లెనిన్ చిత్రపటానికి జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పూలమాలలేసి మాట్లాడారు. కష్టజీవులకు, కార్మిక వర్గానికి ఆర్థిక సమానత్వం సాధించాలంటే ఏకైక మార్గం సోషలిజమేనని లెనిన్ చెప్పారన్నారు. ప్రతి ఒక్కరికీ విద్య వైద్యం ప్రాథమిక అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలేదేనన్నారు. అయితే పాలుకులు దాన్ని విస్మరించి కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేలా విధానాలను అమలు చేస్తున్నారని మండిపడ్డారు. మతోన్మాదంతో రెచ్చిపోతున్న బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, లెనిన్ స్ఫూర్తితో పోరాడాలని చెప్పారు. అనంతరం శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, ప్రముఖ న్యాయవాది బి.సలీం మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు ఎమ్‌డి హుస్సేన్, రబ్బాని, మస్తాన్‌వలి, సుభాష్ చంద్రబోస్, జిలాని మాలిక్, జి.మల్లీశ్వరి, ఫాతిమా, బి.నిర్మల, డి.సాయి పాల్గొన్నారు. కమ్యూనిజంతోనే కార్మిక వర్గ విముక్తి కలుగుతుందని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య అన్నారు. **సత్తెనపల్లి**లోని పుతుంబాక భవన్‌లో ఆయన మాట్లాడుతూ రష్యా రాజు జార్ చక్రవర్తి దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా రష్యాల్లో కార్మిక వర్గాన్ని లెనిన్ ఐక్యం చేసి అనేక కార్మిక ఉద్యమాలను నిర్వహించారని అన్నారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, పి.సూర్యప్రకాశరావు, ఎ.వెంకటనారాయణ, ఆర్.పురుషోత్తం, షేక్ సైదులు, సిహెచ్.ఆంజనేయులు, జి.సుసులోవ్, జి.రజిని, జి.ఉమశ్రీ, షేక్ సాయిబా పాల్గొన్నారు. **పిడుగురాళ్ల**లోని కన్నెగంటి హనుమంతు భవనంలో చిత్రపటానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు పూలమాలలేసి మాట్లాడారు. నాయకులు టి.శ్రీనివాసరావు, టి.సుబ్బయ్య, బి.నాగేశ్వరరావు, సాంబయ్య, పి.కృష్ణ, బి.వెంకటేశ్వర్లు, సంపత్ వెంకటకృష్ణ, జి.కొండమ్మ, ఆంజనేయరాజు పాల్గొన్నారు. **తాడేపల్లి**లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎ.కోటిరెడ్డి, రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి మాట్లాడారు. కార్మిక రాజ్యం ఎలా ఉంటుందో ఆ సుగంధాలను ప్రపంచమంతా తెలియజేసిన నేత లెనిన్ అని కొనియాడారు. స్వాతంత్ర్యం సాధించిన మొదటలో భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్మించడంలో ఆనాటి సోవియట్ యూనియన్ ఇచ్చిన మద్దతు మరువలేనిదన్నారు. 22 ఏళ్ల చిరు ప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ లాంటి యువకిషోరాలు కూడా లెనిన్ నుంచి స్ఫూర్తి పొందిన వారేనని చెప్పారు. పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జె.శివశంకరరావు, కె.కరుణాకరరావు, డివి భాస్కరరెడ్డి, డి.విజయబాబు, వై.బర్నబస్, కె.మేరి, డి.దశరథరామిరెడ్డి, ఆర్‌వి రాఘవయ్య, ఎల్.ఆచారి, వై.కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఉండవల్లిలో చిత్రపటానికి సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిహెచ్.సుందరరావు, ఇమ్మానుయేలు రాజు, టి.బక్కిరెడ్డి, పి.రాఘవులు, వి.పార్థసారథి, రాఘవయ్య, ఎస్.శేషయ్య, కె.కరుణాకరరావు, మస్తానరావు, నాగరాజు పాల్గొన్నారు. సుందరయ్య నగర్‌లో సభకు కె.కరుణాకరరావు అధ్యక్షత వహించారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకటరావు మాట్లాడారు. బి.రామారావు, పి.రామచంద్రరావు, బేబి పాల్గొన్నారు. **మంగళగిరి**లోని సిపిఎం కార్యాలయంలో సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ అధ్యక్షతన సభ నిర్వహించారు. సీనియర్ నాయకులు జెవి రాఘవులు, గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌-ఎస్ చెంగయ్య మాట్లాడారు. ఎం.బాలాజీ, టి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, ఎస్.గణేష్, జె.బ్రాహ్మణి పాల్గొన్నారు. **అమరావతి**లోని సిపిఎం కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. **చిలకలూరిపేట**లోని సిపిఎం కార్యాలయంలో సభకు ఎస్.బాబు అధ్యక్ష వహించారు. లెనిన్ చిత్రపటానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ పూలమాలలేసి మాట్లాడారు. కె.శ్రీనివాసరెడ్డి, టి.సుబ్బారెడ్డి, కె.ప్రతాప్‌రెడ్డి, ఎం.విల్సన్, కె.రోశయ్య, బి.శ్రీను నాయక్ పాల్గొన్నారు. **క్రోసూరు**లోని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడారు. ఎ.ఆంజనేయులు, జి.మహేష్, జి.చిన్నప్ప పాల్గొన్నారు. **దుగ్గిరాల**లోని సభ నిర్వహించగా నాయకులు డి.వెంకటరెడ్డి మాట్లాడారు. మండల కార్యదర్శి జె.బాలరాజు, ఎం.నాగమల్లేశ్వరావు, ఎ.పోతురాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మంగళగిరి

తాడేపల్లి

వచ్చే ఏడాదికి ప్రతి ఇంటికీ నీటి కుళాయి

- రూ.508.16 కోట్లతో పనులకు గ్రామస్థాయి నుండి ప్రణాళికలు సిద్ధం
- పల్నాడు జిల్లాల్లో ఐదు ప్రాంతాల్లో నీటి పరీక్ష ల్యాబ్‌లు
- ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ ఆర్‌ఎస్‌ఆర్ సురేష్

ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను వచ్చే ఏడాదికి పూర్తి చేసి శివారు కాలనీలకు సైతం రక్షిత నీరు అందజేయడమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి ప్రణాళికలు రూపొందించామని గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య పర్యవేక్షిత ఇంజినీర్ ఆర్‌ఎస్‌ఆర్ సురేష్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి నీటి కుళాయి ఏర్పాటు పనులు పూర్తి చేస్తామని, అందులో భాగంగానే సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన శాఖా పరమైన అంశాలను వివరించారు.

జల్ జీవన్ మిషన్ లక్ష్యం ఏమిటి?

గ్రామ గ్రామాన శివారు కాలనీలకు సైతం ప్రజలకు రక్షిత నీరు అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యం. 2019లో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ పథకంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిధులతో ఈ పనులు చేపట్టాల్సి ఉంటుంది. జిల్లాకు రూ.508.16 కోట్లతో 1055 పనులు మంజూరయ్యాయి.

పల్నాడు జిల్లాలో జరిగే పనులు?

జిల్లాలో 419740 గృహాలు ఉండగా ఈ పథకం ప్రారంభించే నాటికి 58166 గృహాలకు నీటి కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. పథకం ప్రారంభించాక 145260 ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చాం. 274480 కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. ఈ ఏడాది మార్చి నాటికి 51742 లక్ష్యం నిర్దేశించగా 34692 కనెక్షన్లు మంజూరు చేశారు.

పనులను ఎప్పటికీ పూర్తి చేస్తారు?

పనుల్లో 624 పనులు పూర్తవగా మిగతావి కూడా వేగంగానే జరుగుతున్నాయి. ఈ ఏడాది 318 పనులు మంజూరవగా వీటికి రూ.13.56 కోట్లు కేటాయించారు. వీటిలో 197 పనులు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది పనులన్నీ పూర్తి చేసి ప్రతి కుటుంబానికి నీటి సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

నీటి అవసరాలు తీర్చేందుకు ప్రధానంగా ఏమున్నాయి?

పల్నాడు జిల్లాలో 28 మండలాలకు ప్రధాన నీటి వనరు నాగార్జున సాగర్ జలాశయం. నీటిని సమ్మర్ స్టోరేజి ట్యాంకుల ద్వారా గ్రామపంచాయతీల్లో చెరువుల్లో నిల్వ చేసి శుద్ధి చేసిన అనంతరం సరఫరా చేస్తాం. కొన్ని ప్రాంతాల్లో బోర్ల ద్వారా నీటిని తోడి శుద్ధి చేసి సరఫరా చేస్తున్నాం.

నీటి పరీక్షలు చేయించుకోవాలంటే ?

నరసరావుపేట, పిడుగురాళ్ల, వినుకొండ, మాచర్ల, క్రోసూరులో నీటి పరీక్షలు చేసే ల్యాబ్‌లు ఉన్నాయి. ప్రతినెలా ఒక్కో ల్యాబ్‌లో 300 వరకు శాంపిల్స్ సేకరించి పరీక్షించి వాటి వివరాలను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేస్తాం. ప్రతి గ్రామపంచాయతీకి ఫీల్డ్ టెస్ట్ కిట్ అందజేశాం. వాటి ద్వారా నీటి పరీక్షలు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎన్ని మరుగుదొడ్లు నిర్మించారు?

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఇప్పటికీ 14285 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేశాం. మరుగుదొడ్డి, స్నానపు గది కలిపి నిర్మించుకుంటే రూ.15 వేలు, మరుగుదొడ్డి మాత్రమే నిర్మించుకున్న వారికి రూ.12 వేలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తాం.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు?

పేదలందరికీ ఇళ్లు పథకం కింద శాశ్వత ప్రాతిపదికన నీటి సరఫరా చేసేందుకు కేటాయించిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇంటి నిర్మాణానికి అవసరమైన నీటిని తాత్కాలిక ప్రాతిపదికన సరఫరా చేస్తున్నాం.

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా